ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 02.04.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా ఖరారు చేస్తూ చట్టబద్ధతను కల్పించే ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ బిల్లుకు రాజ్యసభ ఆమోదం తెలిపింది.

2. భారతీయ జనతా పార్టీ చొరబాటుదారులకు మాత్రమే వ్యతిరేకమని, అస్సాంలోని అసలైన ముస్లింలకు వ్యతిరేకం కాదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు.

3. పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న సంక్షోభం దృష్ట్యా ఈ ఏడాది జూన్ 30 వరకు పెట్రోకెమికల్ ఉత్పత్తులపై కస్టమ్స్ సుంకం పూర్తి మినహాయింపు ఇవ్వనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

4. ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా ఈరోజు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో జరిగే మ్యాచ్ లో కోల్‌కతా నైట్ రైడర్స్ - సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు తలపడతాయి.

**RS-AP:**

అమరావతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా ఖరారు చేస్తూ చట్టబద్ధతను కల్పించే ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ బిల్లుకు రాజ్యసభ ఆమోదం తెలిపింది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ ఈ బిల్లును ప్రవేశపెట్టగా ఎంపీ రేణుకా చౌదరి ఈ బిల్లుపై చర్చను ప్రారంభించారు. వైఎస్సార్సీపీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేసినప్పటికీ ఈ బిల్లు మూజువాణి పద్ధతి ద్వారా ఆమోదించబడింది. రాజ్యసభ చైర్మన్ సీపీ రాధాకృష్ణన్ ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అభినందనలు తెలిపారు. చర్చలో పాల్గొన్న 11 పార్టీలలో 10 పార్టీలు ఈ

బిల్లుకు మద్దతు పలికాయి. ఇప్పటికే లోక్ సభ లో ఆమోదం పొందిన బిల్లు అధికారికంగా చట్టంగా మారేందుకు రాష్ట్రపతి ఆమోదం పొందవలసి ఉంది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లు, 2026 పార్లమెంటులోని ఉభయ సభల్లో ఏకగ్రీవంగా ఆమోదం పొందడం పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్ర అభివృద్ధిలో ఒక కీలకమైన పరిణామమని అభివర్ణించారు. ఈ చట్టం ఆంధ్రప్రదేశ్ ప్రజల ఉమ్మడి సంకల్పానికి, ఆకాంక్షలకు ప్రతిబింబమని ఎక్స్ వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు.

**NSD**

## AMIT SHAH - ASSAM VISIT

కేంద్ర హోం మంత్రి, బిజెపి సీనియర్ నాయకుడు అమిత్ షా అస్సాం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆ రాష్ట్రానికి చేరుకున్నారు. ఈ మధ్యాహ్నం నాగావ్ జిల్లాలోని కలియాబోర్ నియోజకవర్గంలో ఏజీపీ అభ్యర్థి కేశబ్ మహంతకు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమిత్ షా... బిజెపి - చొరబాటుదారులకు మాత్రమే వ్యతిరేకమని, అస్సాంలోని అసలైన ముస్లిం నివాసితులకు వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అస్సాం అభివృద్ధిని విస్మరించిందని హోంమంత్రి విమర్శించారు. గత 10 ఏళ్లలో బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అస్సాం రాష్ట్రానికి ఒక లక్షా 78 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులను కేటాయించిందని వెల్లడించారు.

**NSD**

## GOYAL - WTO MINISTERIAL CONFERENCE

మార్చి 26 నుండి 29 వరకు కెమెరూన్‌లోని యావుండేలో జరిగిన ప్రపంచ వాణిజ్య సంస్థ 14వ మంత్రివర్గ స్థాయి సమావేశ ఫలితాలను కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయుష్ గోయల్ మీడియాకు వివరించారు. న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... WTO సంస్కరణలు, మత్స్యకార సబ్సిడీలు, పెట్టుబడుల సరళీకరణ, ఈ-కామర్స్, వ్యవసాయం వంటి కీలక అంశాలపై నాలుగు రోజుల సదస్సులో సుదీర్ఘ చర్చలు

జరిగినట్లు తెలిపారు. ప్రపంచ వాణిజ్య వ్యవస్థలో చిన్న దేశాల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు అవసరమైన లాజిస్టిక్స్, అనుసంధానం, సరిహద్దు ప్రక్రియలను మెరుగుపరచడం వంటి మూడు కీలక నిర్ణయాలను ఈ సమావేశంలో ప్రకటించినట్లు గోయల్ వెల్లడించారు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో డిజిటల్ మౌలిక సదుపాయాలు, నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడం ద్వారా ఈ-కామర్స్ రంగంలో డిజిటల్ అంతరాన్ని తగ్గించాలని భారత్ కోరినట్లు గోయల్ తెలిపారు.

**NSD**

**ADD NADDA PARLIAMENT**

మహిళా రిజర్వేషన్ బిల్లు అనేది మహిళల గౌరవం, సాధికారతకు సంబంధించినదని, దీనిని ఎన్డీయే ప్రభుత్వం నెరవేర్చిందని రాజ్యసభలో సభా పక్ష నేత జేపీ నడ్డా పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ 30 ఏళ్ల పాటు ఆమోదం చేయించలేకపోయిన ఈ బిల్లును, మోదీ ప్రభుత్వం కేవలం రెండు రోజుల్లోనే ఆమోదించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి అంశాన్ని రాజకీయ కోణంలోనే చూడటానికి ప్రయత్నిస్తోందని నడ్డా విమర్శించారు. మహిళా రిజర్వేషన్ అనేది మానవతా దృక్పథంతో కూడినదని, అభివృద్ధి చెందిన దేశ స్వప్నమని నడ్డా అన్నారు.

**NSD**

**REV. INTERMINISTERIAL BRIEFING**

పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న సంక్షోభం దృష్ట్యా ఈ ఏడాది జూన్ 30 వరకు కీలకమైన పెట్రోకెమికల్ ఉత్పత్తులపై పూర్తి కస్టమ్స్ సుంకం మినహాయింపు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. పశ్చిమ ఆసియా పరిణామాలపై ఈరోజు జరిగిన అంతర్ మంత్రిత్వ శాఖల సమావేశంలో పరోక్ష పన్నులు, కస్టమ్స్ సెంట్రల్ బోర్డ్ సభ్యుడు సంజయ్ మంగళ్ మాట్లాడుతూ... దేశీయ పరిశ్రమలకు అవసరమైన పెట్రోకెమికల్ ముడిసరుకు నిరంతరం అందుబాటులో ఉంచేందుకు, సరఫరా స్థిరత్వాన్ని కాపాడేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

**BYTE- SANJAY MANGAL**

ఎగుమతి ప్రోత్సాహక మూలధన వస్తువుల అనుమతులు ఉన్న ఎగుమతిదారులకు తమ ఎగుమతి లక్ష్యాలను పూర్తి చేయడానికి ఆగస్టు 31 వరకు అదనంగా మూడు నెలల గడువు ఇచ్చినట్లు వాణిజ్య, పరిశ్రమల శాఖ అదనపు కార్యదర్శి లవ్ అగర్వాల్ వెల్లడించారు.

**BYTE-LAV AGARWAL**

చమురు, సహజ వాయువు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ మాట్లాడుతూ... దేశంలో ముడిచమురు లభ్యత సాధారణంగా ఉందని, రిఫైనరీలు గరిష్ట సామర్థ్యంతో పనిచేస్తున్నాయని చెప్పారు. ధరలను స్థిరంగా ఉంచడానికి ప్రభుత్వం పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించిందని, రాబోయే 60 రోజులకు సరిపడా ముడిచమురు సరఫరాకు ఏర్పాట్లు చేశామని తెలిపారు.

**Byte- Sujata Sharma**

విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ... ఇరాన్‌లో ఉన్న 845 మంది విద్యార్థులతో సహా సుమారు 1,200 మంది భారతీయ పౌరులు ఆర్మేనియా, అజర్బైజాన్ సరిహద్దుల ద్వారా సురక్షితంగా బయటకు రావడానికి సహాయం చేసినట్లు తెలిపారు.

**Byte- Randhir Jaiswal**

## MEA BRIEFING (EARLY)

ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షకులకు భద్రత కల్పించాలని భారత్ పిలుపునిచ్చింది. న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన మీడియా సమావేశంలో విదేశాంగ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ... యూనిఫిల్ లో ఉన్న ఐరాస శాంతి పరిరక్షకులపై ఇటీవల జరిగిన దాడులను భారత్ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. శాంతి పరిరక్షకులకు వ్యతిరేకంగా జరుగుతున్న నేరాలకు బాధ్యులను చేసి, జవాబుదారీతనాన్ని కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. యూనిఫిల్‌లో దాదాపు 600 మంది భారతీయ సైనికులు ఉన్నారని, ఐరాస ఆధ్వర్యంలో

జరుగుతున్న శాంతి పరిరక్షణ మిషన్లలో భారతదేశం ప్రపంచ భద్రతకు గణనీయమైన సహకారం అందిస్తోందని జైస్వాల్ ఈ సందర్భంగా గుర్తు చేశారు.

**NSD**

**IPL**

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా ఈరోజు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో కోల్‌కతా నైట్ రైడర్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభమవుతుంది. కాగా, నిన్న లక్నోలోని ఏకానా స్టేడియంలో జరిగిన ఐదవ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు లక్నో సూపర్ జెయింట్స్ పై ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన లక్నో 141 పరుగులకే ఆలౌట్ అయ్యింది. అనంతరం 142 పరుగుల లక్ష్యాన్ని ఢిల్లీ క్యాపిటల్స్ 17.1 ఓవర్లలోనే నాలుగు వికెట్లు కోల్పోయి ఛేదించింది.

**NSD**

**GAURAV : PAWAN EP-I 02.04.2026**

**ANDHRA PRADESH CM - AMENDMENT BILL**

Andhra Pradesh Chief Minister N. Chandrababu Naidu welcomed the unanimous passage of the Andhra Pradesh Reorganisation (Amendment) Bill, 2026 in both Houses of Parliament of India, calling it a significant development for the state. In a statement shared on X, Mr. Naidu said the legislation reflects the collective will and aspirations of the people of Andhra Pradesh. He noted that the decision provides clarity on the status of Amaravati, affirming it as the sole capital of the state. The Chief Minister expressed gratitude to Prime Minister Narendra Modi for his continued support toward Amaravati, highlighting key moments including the foundation stone laying in 2015 and renewed backing in 2025. He also acknowledged the role of Union Home Minister Amit Shah and the central government in facilitating the bill's passage.

<><><> **ALLU MURALI/VIJAYWADA/MAIL/1641 HRS**

**GAURAV EP-I 02.04.2026**

**MEA BRIEFING (EARLY)**

India today called for ensuring the safety and security of UN peacekeepers. Briefing media in New Delhi, External Affairs Ministry

Spokesperson Randhir Jaiswal said that India condemns the recent attacks on UN peacekeepers in UNIFIL and has sought accountability for crimes against peacekeepers. Mr Jaiswal highlighted that there are 600 Indian troops in UNIFIL which have made significant contribution to global peacekeeping and security under the aegis of UN mandated peacekeeping missions.

**(BYTE-JAISWAL)**

Speaking on the West Asia crisis, Mr Jaiswal informed that the UK has invited several countries including India for talks on the Strait of Hormuz. He added that the Foreign Secretary will be attending the meeting. He further informed that India continues to supply energy requirements to Bangladesh and has recently supplied fuel to Sri Lanka on their requests. Mr Jaiswal said, all requests are being examined keeping in mind the country's needs.

**(BYTE-JAISWAL)**

**<><>SUPARNA/PH/BHANU/1753**

**GAURAV EP-I 02.04.2026**

**REV. INTERMINISTERIAL BRIEFING**

The government today said that full custom duty exemption will be provided on critical petrochemical products till 30th June this year amid the ongoing crisis in West Asia. Addressing the media at the Interministerial Briefing on Recent Developments in West Asia, Member of the Central Board of Indirect Taxes and Customs, Sanjay Mangal, said that this measure has been taken as a temporary and targeted relief inorder to ensure continued availability of critical petrochemicals inputs for domestic industry and safeguard supply stability in the country. He added that this exemption is expected to benefit a large number of sectors that are dependent on petrochemicals and intermediate products like plastics, textiles, pharmaceuticals among others. He said that this will also provide relief to consumers of their final products.

(BYTE- SANJAY MANGAL)

Additional Secretary in the Ministry of Commerce and Industry Lav Agarwal informed that exporters who hold Advance Authorisations or Export Promotion Capital Goods authorizations have been given an additional three months period till 31st August to fulfill their export commitments. He added that no license will be lapsed and no penalty will be imposed during this period which will reduce the stress on the

exporters. Mr Agarwal also informed that the Remission of Duties and Taxes on Export Products which had been cut to 50 percent in February this year has been restored to 100 percent with effect from 23rd of last month. He further stated that this will help exporters remain cost-competitive.

(BYTE-LAV AGARWAL)

Joint Secretary, Ministry of Petroleum and Natural Gas, Sujata Sharma said crude availability in the country is normal and refineries are operating at maximum capacity. She noted that government has reduced excise duty, on petrol and diesel to keep prices stable while allowing a portion of the burden is also be absorbed by the Oil Marketing Companies. She said that the Government has made arrangements to ensure adequate crude supply for the next 60 days. The Joint Secretary added that the country's refineries are operating at optimal capacity, and no instances of fuel shortages have been reported at retail outlets. She informed that the country's crude inventory is currently sufficient. Natural gas supply to domestic consumers is fully assured at 100 percent

(Byte- Sujata Sharma)

External Affairs Ministry Spokesperson Randhir Jaiswal informed that around one thousand 200 Indian nationals, including 845 students, have been assisted in exiting Iran through land borders into Armenia and Azerbaijan. He said that several Indian nationals have been relocated to safer areas within Iran in recent days. He added that India Government has expressed its gratitude to the authorities of Armenia and Azerbaijan for their support in enabling the safe transit of Indian citizens.

(Byte- Randhir Jaiswal)

<><>BHANU/1718

**GAURAV : PAWAN EP-I 02.04.2026**

**AMIT SHAH - ASSAM VISIT**

Union Home Minister and senior BJP leader Amit Shah arrived in Assam this afternoon on a two-day visit to campaign for Bharatiya Janata Party and other NDA candidates ahead of the Assembly elections. Addressing a poll rally in the Kaliabor constituency of Nagaon district, in support of AGP candidate Kesab Mahanta, the Union Minister said that BJP

is against the infiltrators but not against the original Muslims inhabitants of Assam. The Home Minister critised the Congress party for neglecting Assam during its tenure and informed that BJP led NDA government alloted over 1 lakh 78 thousand crores to Assam during the last 10 years.

**<><><>AMINUL HAQUE JWADDER/GUWAHATI/MAIL/1726 HRS**

**BISHAL:: KAMINI DPP 02.04.2026**
**ADD RIJIJU - PARLIAMENT**

Responding to the opposition, Leader of the House in the Rajya Sabha J P Nadda said, women reservation bill is about the dignity and empowerment of women, which has been fulfilled by the NDA government. He alleged that the bill, which the Congress Party was not able to pass for 30 years, was passed by the Modi government in just two days. Mr Nadda alleged that the Congress party always tend to see everything from a political angle. He said, women's reservation is a humanitarian perspective, and the perspective of a developed India.

**<><>ANUPAM/DIPENDRA/1359**

**GAURAV EP-I 02.04.2026**
**GOYAL - WTO MINISTERIAL CONFERENCE**

Union Commerce and Industry Minister Piyush Goyal today briefed the media on the outcomes of the 14th Ministerial Conference of the World Trade Organization (WTO) held in Yaoundé, Cameroon between 26th to 29th of the previous month. Addressing the media in New Delhi, Mr Goyal said that the four-day conference witnessed intensive deliberations on key global trade issues including WTO reforms, fisheries subsidies, investment facilitation for development, e-commerce, agriculture, and other developmental concerns. He informed that three key decisions were announced during the conference, including measures aimed at strengthening the integration of small economies into the multilateral trading system, with a focus on improving trade logistics, connectivity, and border processes to enhance their participation in global trade.

**(BYTE - PIYUSH GOYAL )**

On broader trade principles, Mr Goyal highlighted that India strongly reiterated the importance of the Most Favoured Nation and Special and Differential Treatment principles. He also noted that India advocated

bridging the digital divide in the e-commerce domain by strengthening digital infrastructure and skill development in least developed and developing countries. On agriculture, the Minister said India has reiterated the need for a permanent solution on public stockholding for food security purposes and a Special Safeguard Mechanism to protect farmers' interests.

Referring to fisheries subsidies, the Minister said that discussions focused on addressing overcapacity and overfishing, with consensus among member countries on promoting sustainable practices. He emphasized that India has consistently followed sustainable fishing methods and remains committed to supporting small and artisanal fishermen. He added that the government is monitoring fishing capacities to curb overexploitation and is seeking an adequate transition period to further develop its fisheries sector.

**(BYTE - PIYUSH GOYAL)**

**<><>AMAN/ROHAN/1602 HRS**

**BISHAL** **DP-II** **02.04.2026**

**DAY IPL**

In IPL cricket, Kolkata Knight Riders will take on Sunrisers Hyderabad at Eden Gardens in Kolkata this evening. The match will begin at 7:30 PM Indian Time. Yesterday, Delhi Capitals defeated Lucknow Super Giants by six wickets in the fifth match of the tournament at the Bharat Ratna Shri Atal Bihari Vajpayee Ekana Stadium in Lucknow. Put in to bat first, Lucknow Super Giants were bowled out for 141, with Abdul Samad top-scoring with 36. Delhi Capitals pacers Lungi Ngidi and T. Natarajan picked up three wickets each. In reply, Delhi Capitals chased down the target in 17.1 overs for the loss of four wickets, riding on Sameer Rizvi's unbeaten 70. Rizvi was named Player of the Match for his match-winning innings.

**SHAILESH/NET/1100 HRS**